షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 5 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 11 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు


VOLUME : 02 ISSUE :5 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 11 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-



## దోపిడీదారుల భరతం పడతా

- లూటీ చేసిన సొమ్ములు కక్కిస్తాం
- ఇసుక మైనింగ్‌లో కోట్లాది రూపాయలను నేతలు దోచుకున్నారు
- ఆ సొమ్మంతా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కక్కిస్తాం
- ఈ పోరాటాన్ని కోర్టుల ముందుంచుతామని, మీ సొమ్ము మీకే వెచ్చిసాం
- కాంగ్రెస్–జేఎంఎం కూటమి ఓబీసీల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చేస్తోంది
- ఉపకులాలను ఉసిగొలుపుతోంది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

# బాధ్యతగా పని చేయండి



- నామినేటెడ్ నేతలకు సీఎం శుభాకాంక్షలు
- ప్రజల కోసం పనిచేయాలి
- ప్రతి ఒక్కరూ కూటమి పార్టీలకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి
- ఆ పదవులు పొందిన వారికి శుభాకాంక్షలు చెప్పిన సీఎం చంద్రబాబు..
- పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా పదవులు ఇచ్చాం
- పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం పనిచేయాలని సూచన

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు పొందిన 59 మందికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. నామినేటెడ్ పదవులు పొందిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం నాయకులు పనిచేయాలని స్పష్టంచేశారు. పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా పదవులు ఇచ్చామని గుర్తుచేశారు. 30 వేల దరఖాస్తులు పరిశీలించి, తగిన వ్యక్తికి తగిన గౌరవం విధానంతో అవకాశం కల్పించామన్నారు. వేధింపులకు గురైన వారికి, మహిళలు, యువతకు అవకాశాలు, సమర్థత చాటిన - మిగతా3లో



## సీఆర్‌డీఏ ప్రతిపాదనలకు కేంద్రం పచ్చజెండా

- అమరావతికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఇచ్చే నిధుల వినియోగంపై ప్రభుత్వం ఉత్తర్వులు
- సీఆర్‌డీఏ ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికశాఖ ఆమోదించిందని వెల్లడి
- ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ.15 వేల కోట్ల సాయం
- ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు ద్వారా సర్దుబాటు
- సీఆర్డీయే ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం
- మరో రూ.6,750 కోట్ల మేర నిధులు వచ్చే అవకాశం

**అమరావతి**

రాజధాని అమరావతి నగరం సుస్థిరాభివృద్ధి, నగర నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు ఇచ్చే నిధుల వినియోగంపై ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా 15 వేల కోట్ల రూపాయల మేర రుణ సహకారాన్ని అందించనున్నట్టు స్పష్టంచేసింది. అమరావతి అభివృద్ధి ప్రణాళిక అమలుచేయాలని: ఈ నిధులతో రాజధాని అమరావతిలో అత్యున్నత ప్రమాణాలతో మౌలిక వసతులు, హరిత నిర్మాణాలు, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉండేలా కార్యాచరణ చేపట్టాలని స్పష్టం చేసింది. ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలు అమలు చేయాలని సీఆర్డిఏను ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రధాన రహదారులు, డక్ట్ లు, డ్రెయిన్ లు, వరద నీటి ప్రవాహానికి అనుగుణంగా కాలువలు, నీటి రిజర్వాయర్‌లు, సురక్షిత తాగునీరు లాంటి సదుపాయాలకు సంబధించిన ప్రాజెక్టులు చేపట్టాలని ఆదేశించారు. - మిగతా3లో

# జగన్ ట్వీట్.. అబద్దాల పుట్ట

- ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- దోపిడీ దారుడే.. వ్యవస్థీకృత నేర రాజకీయాలు చేస్తాడు
- చట్ట బద్ద వ్యాపారం, పరిపాలన చేసే సీఎం చంద్రబాబుకు వ్యవస్థీకృత నేర రాజకీయాల చేసే అవసరం లేదు
- ఆత్మ విమర్శ మరచి అబద్దాలతో ఎదురు దాడి చేసే నేతల రాజకీయ భవిత కనుమరుగు అవుతుందన్నది

**అమరావతి**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ట్వీట్ అంతా అబద్దాల పుట్ట అని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం అమరావతిలో అభివర్ణించారు. గతంలో చేసిన తప్పులకు సంబంధించి ఆ పార్టీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవడం మానేసి.. ఎదురు దాడికి దిగుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో వైసీపీ మునిగిపోతుందన్నారు. దోపిడీ దారుడే.. వ్యవస్థీకృత నేర రాజకీయాలు చేస్తాడని ఆయన పేర్కొన్నారు. 2004లో వైఎస్ జగన్‌కు రూ.2 కోట్ల లోపు ఆస్తి ఉండేదని గుర్తు - మిగతా3లో



## జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

- ఆర్మీ అధికారి మృతి, ముగ్గురు జవాన్లకు గాయాలు
- మరో ముగ్గురు కమాండోలు గాయపడినట్లు వెల్లడి
- ఆర్మీ జవాన్లు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్






## పలువురు ఐఏఎస్‌ల బదిలీ

- ఏపీ సర్కార్ ఉత్తర్వులు జారీ..
- ఆర్థిక శాఖ కార్యదర్శిగా డి.రోనాల్డ్ రోస్
- కె.కన్నబాబుకు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు
- ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీగా బి.అనిల్ కుమార్ రెడ్డిని

## ఆసక్తికరంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- సభ ముందుకు కీలక బిల్లులు
- ఉదయం 10 గంటలకు సమావేశం కానున్న అసెంబ్లీ, శాసన మండలి
- 2024–25 బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఏపీ ప్రభుత్వం
- 10 రోజులు పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం
- సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో పెద్ద పీట
- సమావేశాలకు దూరంగా వైఎస్సార్సీపీ




**గుంటూరు**

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. సుమారు 10 రోజులు పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. రేపు ఉదయం అసెంబ్లీలో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2024 - 25 ఏడాదికి ఆర్థిక బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. అంతకు ముందుగా ఉదయం 9 గంటలకు అసెంబ్లీలోని సీఎం ఛాంబర్ లో ఏపీ క్యాబినెట్ భేటీ జరగనుంది 2024–25 ఆర్థిక బడ్జెట్‌కు - మిగతా3లో



## పార్టీ కోసం పనిచేయండి

- ఏపీలో 50 నియోజకవర్గాలకు కాంగ్రెస్ సమన్వయకర్తల నియామకం
- త్వరలో మరికొన్ని నియోజకవర్గాలకు కోఆర్డినేటర్ల పేర్లను ప్రకటిస్తామని వెల్లడి
- ప్రతి ఒక్కరు ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరుచుకుని పార్టీ పటిష్టతకు కృషి చేయాలని


# మాది మెతక ప్రభుత్వం కాదు

- "రాష్ట్ర అటవీశాఖ తరపున ఆయా కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం
- వారి త్యాగాలను స్మరిస్తూ కొంతమంది ఫారెస్ట్ అధికారుల విగ్రహాలు ఏర్పాటు చేస్తాం
- భవిష్యత్తు తరాలకు ఒక ధైర్యం కలిగించేలా సంస్మరణ దినోత్సవం చేయాలి.
- ఐఏఎస్‌లకు వార్నింగ్ ఇస్తే సుమోటోగా కేసులు పెడతాం
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అడిగితే భద్రత కల్పిస్తాం
- మహిళా భద్రత విషయంలో సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి
- అటవీ అమరవీరుల సంస్మరణ సభలో పవన్ కల్యాణ్



**గుంటూరు**

విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారులను బెదిరిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అధికారులకు ఇంకోసారి హెచ్చరికలు వంటివి చేస్తే సుమోటో కేసులు పెడతామని ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. అధికారులపై ఈగ వాలినా, చిన్న గీతపడినా బెదిరింపులకు దిగినవారే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సప్త సముద్రాలు దాటినా, రిటైర్ అయినా వదిలిపెట్టమని ఐపీఎస్ అధికారులు లక్ష్యంగా గత ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరిస్తామని తెలిపారు. కర్తవ్య నిర్వహణలో ఉన్న అధికారులు ఎవరూ వాళ్ల బెదిరింపులకు బెదిరిపోరన్నారు. 20 ఏళ్లు తమ ప్రభుత్వం ఉంటుందని మభ్యపెట్టి గత ప్రభుత్వంలో పోలీసు అధికారులతో ఘోర తప్పిదాలు చేయించారని, రోడ్డు మీద నిరసనను చూస్తున్న మహిళలపై కూడా హత్యాయత్నం కేసులు పెట్టారని చెప్పారు. ప్రతిపక్షంలో ఉండగా పోలీసులు ఎన్నిసార్లు ఇబ్బందిపెట్టినా బాధ్యతగా వ్యవహరించమని - మిగతా3లో



## రష్యా రాజధాని మాస్కోపై ఉక్రెయిన్ దాడి

- రష్యా రాజధాని మాస్కోపై 34 డ్రోన్లతో దాడి చేసిన ఉక్రెయిన్
- 2022లో యుద్ధం ఆరంభమయ్యాక మాస్కోపై ఇదే అతిపెద్ద దాడి
- అన్ని డ్రోన్లను కూల్చివేశామని ప్రకటించిన రష్యా సైన్యం
- రష్యా తమపై 145 డ్రోన్లతో దాడి చేసిందన్న ఉక్రెయిన్

# బాధ్యతగా పని చేయండి

-మొదటిపేజీ తరువాయి

బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి పదవులు దక్కాయని తెలిపారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ఎంపికైన వారు పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. నామినేటెడ్ పదవులు పొందిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు.

30 వేల దరఖాస్తులను స్వయంగా పరిశీలించి: నామినేటెడ్ పదవుల మొదటి లిస్టులో 20 ఛైర్మన్ పోస్టులు, ఒక వైస్ ఛైర్మన్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. రెండో లిస్టులో ఏకంగా 62 మందికి ఛైర్మన్ పదవులు, సలహాదారు పదవులు కట్టబెట్టింది. సుదీర్ఘ కసరత్తు తరువాత పదవుల కోసం వచ్చిన 30 వేల దరఖాస్తులను స్వయంగా పరిశీలించిన ముఖ్యమంత్రి నేతలను వివిధ పోస్టులకు ఎంపిక చేశారు. వీటిలో 60 రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులు కాగా, క్యాబినెట్ హోదాతో రెండు సలహాదారు పోస్టులు ఉన్నాయి.

పదవులు పొందిన అందరికీ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కూటమి ప్రభుత్వంలో మంచి అవకాశాలు పొందారన్న చంద్రబాబు, పొలిటికల్ గవర్నెన్స్?ను దృష్టిలో పెట్టుకుని నామినేటెడ్ పదవులకు ఎంపిక చేశామని స్పష్టంచేశారు. పొలిటికల్ గవర్నెన్స్ అంటే ప్రజలకు చేసే మంచిలో భాగస్వాములు కావడమేనని తేల్చిచెప్పారు. మరింత ఖచ్చితత్వంతో, క్షేత్ర స్థాయి పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఏర్పడుతుందన్నారు. పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం పనిచేయాలని సూచించారు.

కష్టపడిన వారికి న్యాయం చేయాలనే : పదవుల ఎంపికపై సుదీర్ఘమైన, పటిష్టమైన కసరత్తు చేశామని సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. ఎంతో మంది ఆశావాహులు ఉన్నా కష్టపడిన వారికి న్యాయం చేయాలనే అంశం ప్రాతిపదికగా ముందుగా మిమ్మల్ని ఎంపిక చేశామన్నారు. పార్టీ కోసం పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా ఈ ఎంపికలు జరిగాయన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సరైన వ్యక్తికి సరైన చోట టిక్కెట్ అనే విషయంలో అనుసరించిన విధానం మంచి ఫలితాన్ని ఇచ్చిందన్న చంద్రబాబు, స్వయంగా ప్రజల నుంచి ఎమ్మెల్యేగా ఎవరిని కోరకుంటున్నారని ఐవీఆర్ఎస్ ద్వారా తెలుసుకుని ప్రజామోదం ఉన్నవారికే టిక్కెట్లు ఇచ్చిన్నట్లు గుర్తుచేశారు.

పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు: ప్రజలు ఆ విధానాన్ని స్వాగతించడం వలనే చరిత్రలో లేని విధంగా 93 శాతం స్ట్రైక్ రేట్?తో, 57 శాతం ఓట్ షేర్?తో కూటమికి పట్టంకట్టారని తేల్చిచెప్పారు. నేడు పదవుల విషయంలో కూడా అదే సూత్రాన్ని అవలంభించిన్నట్లు తెలిపారు. ముఖ్యంగా తీవ్ర ప్రతికూల పరిస్థితుల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు ఇచ్చామన్నారు. గత ప్రభుత్వ దాష్టీకాలను ఎదుర్కొని 5 ఏళ్లు ధైర్యంగా నిలబడిన వారికి ఎక్కువ ప్రాధాన్యం కల్పించారు. కేసులు, దాడులు, వేధింపులకు గురైన వారిని గుర్తుపెట్టుకుని గౌరవించిన్నట్లు వెల్లడించారు.

ఎన్ని సవాళ్లు వచ్చినా నిలబడి పోరాటం చేసిన వారికి, మహిళలు, యువతకు నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాం. బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చే ఏకైక పార్టీగా తెలుగుదేశం నిలుస్తుందన్నారు. చాలా మంది బూత్ ఇంఛార్జ్‌లు, క్లస్టర్ ఇంఛార్జ్‌లు, యూనిట్ ఇంఛార్జ్‌లు, గ్రామ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చామని తెలిపారు. రానున్న రోజుల్లోనూ మరిన్ని పదవులు ఇస్తామని, గత 5 ఏళ్లు పార్టీ కార్యక్రమాల నిర్వహణలో, మెంబర్ షిప్ కార్యక్రమంలో, పార్టీ నిర్దేశించిన ఇతర లక్ష్యాలను చేరుకున్న వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చిన్నట్లు గుర్తుచేశారు. మారుమూల గ్రామంలో ఉన్నవారికీ పదవి లభిస్తుంది: పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే ఎక్కడో మారుమూల గ్రామంలో ఉన్నవారికీ పదవి లభిస్తుందనేది నేటి ఈ పోస్టుల ద్వారా మరోసారి అందరికీ అర్థం అయ్యిందన్నారు. పనిచేసిన వారికి న్యాయం చేసే క్రమంలో జరిగిన తొలి ఎంపికల్లో అవకాశం పొందారని, రానున్న రోజుల్లో ఇతరులకు కూడా తగిన విధంగా అవకాశాలు కల్పించి, గౌరవిస్తామన్నారు. ఇంకా చాలా మందికి ఆయా కార్పొరేషన్?ల డైరెక్టర్లుగా, ఇతర పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. పదవులు వచ్చిన నాయకులు, యువత రెండేళ్ల పదవీ కాలాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుని ప్రజల కోసం నిజాయితీగా, కష్టపడి పనిచేయడం ద్వారా రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత ఎదగడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు.

ప్రజలతో మమేకమై పనిచేయాలి: సింపుల్ గవర్నమెంట్ ఎఫెక్టివ్ గవర్నెన్స్ అనే నినాదాన్ని గుర్తుపెట్టుకుని ప్రజలతో మమేకమై పనిచేయాలని పదవులు పొందిన వారికి సీఎం సూచించారు. పదవులు వచ్చిన వారు ప్రజలతో మరింత సౌమ్యంగా, గౌరవంగా ఉండాలని, ఎక్కడా పదవీ అహంకారం, హడావుడి అనేది కనిపించకూడదన్నారు. అప్పుడే ప్రభుత్వంతో పాటు తమకు మంచి పేరు వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

కాగా, రెండో విడత నామినేటెడ్ పోస్టుల జాబితాను ఏపీ ప్రభుత్వం శనివారం విడుదల చేసింది. పార్టీ కోసం కష్టపడిన వారికి, వైసీపీ హయాంలో ఇబ్బందులకు గురైన వారికి సహా వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని పదవులు కేయించారు. తొలి విడతలో 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లతోపాటు సభ్యులు, డైరెక్టర్లు కలిపి మొత్తం 99 మందికి అవకాశం కల్పించగా.. రెండో విడతల 59 మందికి పదవులు లభించాయి. అయితే స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్‌గా అవకాశం కల్పించడంపై సీఎం చంద్రబాబుకు టీడీపీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ట్విటర్ వేదికగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. కొన్ని నెలలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ మైదానంలో ఉన్న చెత్తని శుభ్రం చేసే పనిలో నిమగ్నమై ఉన్నానని, ఆ పని దిగ్విజయంగా పూర్తి చేయడంతో నేడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి నియమించారని పట్టాభి చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పట్టణాన్ని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే కీలకమైన బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు.

# మాది మెతక ప్రభుత్వం కాదు

-మొదటిపేజీ తరువాయి

కోరడం తప్ప ఏనాడూ... అంతు చూస్తామని మాట్లాడలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి, శాసనసభ్యుడిగా ఉన్న వ్యక్తి కర్తవ్య నిర్వహణలో ఉన్న అధికారులను బెదిరిస్తూ వ్యాఖ్యలు చేయడాన్ని తప్పుబట్టారు. అటవీ శాఖ అధికారులు ఎందరో స్మగ్లర్ల చేతిలో ప్రాణాలు కోల్పోయారని.. అనేక మంది తీవ్రమైన దెబ్బలు తిన్నారని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. గుంటూరులో పవన్ కల్యాణ్ పర్యటించారు. గుంటూరు అరణ్యభవన్‌లో అటవీ అమరవీరుల సంస్మరణ సభ ఇవాళ(ఆదివారం) జరిగింది. ఈ సభలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. విధుల్లో ప్రాణాలు అర్పించిన అధికారులు, సిబ్బందికి పవన్ కల్యాణ్ నివాళులు అర్పించారు.

అమరవీరుల కుటుంబ సభ్యులను పేరుపేరునా పవన్ కల్యాణ్ పలకరించారు. స్మగ్లర్ల చేతిలో ప్రాణాలు కోల్పోయిన 23మంది ఐ.ఎఫ్.యస్ అధికారుల కుటుంబ సభ్యులకు సాయం అందించారు. వీరిలో అన్ని కేటగిరీల సిబ్బంది, అధికారులు ఉన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... అడవులను సంరక్షించడంలో ఐ.ఎఫ్.యస్ అధికారుల పాత్ర కీలకమని కొనియాడారు. వీరప్పన్ వంటి వారితో పోరాటం చేసిన ఐ.ఎఫ్.యస్ అధికారులు ఉన్నారని గుర్తుచేశారు. వన్య సంపద, వన్య ప్రాణులను కాపాడారని ప్రశంసించారు. ఈ స్మగ్లింగ్‌ను పూర్తిగా నిరోధించేలా తమ వంతుగా కృషి చేస్తామని పవన్ కల్యాణ్ అన్నారు.

**అటవీశాఖలో సంస్కరణలకు కృషి**

"రాష్ట్ర అటవీశాఖ తరపున ఆయా కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం. వారి త్యాగాలను స్మరిస్తూ కొంతమంది ఫారెస్ట్ అధికారుల విగ్రహాలు ఏర్పాటు చేస్తాం. భవిష్యత్తు తరాలకు ఒక ధైర్యం కలిగించేలా సంస్మరణ దినోత్సవం చేయాలి. చెట్లను నరుకుతుంటే ... అడ్డుకుని వారి తలలే బలి ఇచ్చిన చరిత్ర ఐ.ఎఫ్.యస్ అధికారులకు ఉంది. ఐ.ఎఫ్.యస్ అధికారులు ఎందరో వన్య ప్రాణుల రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయారు. అటవీ సంరక్షణ అనేది అందరి కర్తవ్యం. నేటి తరం, భవిష్యత్తు తరాలు కూడా బాధ్యత తీసుకోవాలి. నేను ఈ శాఖ మంత్రిగా ఉన్నంతవరకు ఎంత మేలు చేయగలనో అంతవరకూ నా కృషి ఉంటుంది. 23మంది ఐ.ఎఫ్.యస్ అధికారులు బలి అయిన ఘటనకు జ్ఞాపకంగా ఒక స్మృతి వనం ఉండాలని అడిగారు. ఐ.ఎఫ్.యస్ అధికారి శ్రీనివాస్ విగ్రహం పెట్టాలని కోరారు. అటవీ శాఖలో ఎలాంటి సంస్కరణలు చేపట్టినా నేను మద్దతుగా ఉంటాను. వీటికి అవసరమైన నిధులు కూడా సీఎం చంద్రబాబుతో మాట్లాడి మంజూరు చేస్తాను" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**మాది మెతక ప్రభుత్వం కాదు..**

"మాది మంచి ప్రభుత్వమే కాని మెతక ప్రభుత్వం కాదు. ఐఏఎస్‌లకు వార్నింగ్ ఇస్తే సుమోటోగా కేసులు పెడతాం. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అడిగితే భద్రత కల్పిస్తాం. మహిళా భద్రత విషయంలో సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. అధికారుల మీద చిన్న గాటు పడిన చూస్తూ ఊరుకోం. 20 ఏళ్లు అధికారంలో ఉంటామంటూ అధికారులను ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకున్నారు. గంజాయి మన్యంతో పాటు రెవెన్యూ భూముల్లో కూడా సాగుచేస్తున్నారు. గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నాం. దండీ మార్చి తరహాలో రానున్న కాలంలో పెద్ద స్తూపాలు నిర్మించి అటవీ అమరవీరులకు నివాళులు అర్పిద్దాం. ఎర్రచందనం స్మగ్లర్ల నుంచి అడవులను కాపాడేందుకు ఎలాంటి సహాయం కావాలన్నా మీకు అందిస్తాను. అటవీ అధికారులకు అడవులను రక్షించేందుకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం" అని పవన్ కల్యాణ్ మాటిచ్చారు.

**పవన్ పర్యటనలో అపశృతి**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటనలో అపశృతి చోటు చేసుకుంది. అటవీ శాఖ అమరుల సంస్మరణ సభకు ఇవాళ(ఆదివారం) డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. పవన్ కల్యాణ్ కోసం రహదారిని పోలీసులు బ్లాక్ చేశారు. పవన్ కాన్వాయ్ పోలీసుల వాహనంతో కలెక్టర్ బంగ్లా రోడ్డు నిండిపోయింది. చిలకలూరిపేట నుంచి ఓ రోగినీ గుంటూరులోని ఆస్పత్రికి అంబులెన్స్‌లో తరలిస్తున్నారు. దారి లేక అంబులెన్స్ నిలిచిపోయింది. శ్వాస సంబంధిత ఇబ్బందితో రోగి బాధపడుతున్నట్లు బాధితులు చెప్పారు. శ్వాస అందక అంబులెన్స్ సిబ్బంది సీపీఎస్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ముందుగానే అంబులెన్స్‌కు దారి ఇచ్చుంటే ప్రమాదం జరిగి ఉండదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొద్ది సమయం తర్వాత అంబులెన్స్‌కు పోలీసులు దారి ఇచ్చారు. పవన్ కల్యాణ్ పర్యటనకు అధికారుల ఏర్పాట్లపై ఇప్పటికే విమర్శలు వస్తున్నాయి.

# ఆసక్తికరంగా ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

-మొదటిపేజీ తరువాయి

మంత్రి వర్గం ఆమోదం తెలియ జేయనుంది. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్టు సహా కొన్ని కీలకమైన బిల్లులకు శాసన సభలో ప్రవేశ పెట్టనున్నారు.

**బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం:**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. 2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్?ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ ఏడాది మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్?కు ముందు నాలుగు నెలలకు గాను ఓటాన్ ఏకౌంట్?ను గత ప్రభుత్వం ప్రవేశపెట్టింది అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తరువాత మరో నాలుగు నెలలకు గాను ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్?కు అమోదం తెలిపింది. సోమవారం అసెంబ్లీలో వచ్చే నాలుగు నెలలకు గాను పూర్తి స్థాయిలో 2024- 25 ఏడాదికి బడ్జెట్?ను ప్రవేశ పెట్టనున్నారు.

సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో పెద్ద పీట: ఉదయం 10 గంటల తర్వాత శాసన సభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో గడిచిన ఐదేళ్లకు గాను ప్రవేశ పెట్టిన ఆర్థిక బడ్జెట్?లలో ఏక్కడా తాము చేసిన అప్పులు చూపించలేదు. ఇదే సమయంలో అభివృద్ధి కార్యక్రమాలకు బడ్జెట్?లో ప్రాధాన్యత ఇవ్వలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి - సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వం మరి కొన్ని సంక్షేమ పథకాలకు బడ్జెట్?లో పెద్ద పీట వేయనున్నారు.

ప్రాధాన్య రంగాలైన వ్యవసాయం, సాగునీటికి అధిక




ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇతర కీలక శాఖలకు కూడా భారీగానే నిధులు కేటాయింపులు జరగనున్నాయి. ప్రధానంగా ప్రభుత్వానికి ఆదాయం పెంపు మార్గాలపై కూడా బడ్జెట్?లో ప్రతిపాదనలు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే అమరావతి, పోలవరం ప్రాజెక్ట్?లకు కేంద్ర బడ్జెట్?లోనే భారీగా నిధులు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆ ప్రతిపాదనలు కూడా ప్రస్తుత బడ్జెట్?లో ప్రతిఫలించేలా రూపకల్పన చేశారు. బడ్జెట్?లో ప్రభుత్వ ప్రాధ్యాన్యతా అంశాలకే అధిక నిధులు కేటాయింపులు జరిపే అవకాశం ఉంది.

కీలక బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం: అసెంబ్లీ సమావేశాలు సుమారు పది రోజులు పాటు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. బడ్జెట్ అమోదంతో పాటు కీలక బిల్లులను కూడా ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో లక్షల ఎకరాల్లోని భూములు అన్యాక్రాంత అయ్యాయి. భూముల ఆక్రమణలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రస్తుత ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టం 1982 ఇబ్బందిగా ఉందని దానిని రద్దు చేసి కొత్తగా ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లు 2024 ను ప్రవేశపెట్టనుంది. దీంతో పాటు దేవాలయాల్లోని పాలక మండళ్లలో అదనంగా మరో ఇద్దరు సభ్యులు నియామకంపై బిల్లును ప్రవేశపెట్టనుంది.

గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన జ్యుడీషియల్ ప్రివ్యూ కమీషన్ రద్దు చేస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టనున్నారు. అలాగే జ్యుడిషియల్ అధికారుల ఉద్యోగ విరమణ వయస్సు 60 ఏళ్ల నుంచి 61 ఏళ్ల కు పెంచుతూ చట్ట సవరణ చేయనున్నారు. మద్యం దుకాణాలను ప్రభుత్వమే నిర్వహిస్తుందని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని రద్దు చేస్తూ గతంలో ప్రభుత్వం ఆరినెన్స్ జారీ చేసింది. రాష్ట్రంలో ప్రైవేటుకు మద్యం దుకాణాలు నిర్వహించేలా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టనున్నారు. గత ప్రభుత్వ హయంలో మద్యం ధరలను దారుణంగా పెంచారు. వాటి స్థానంలో మద్యం ధరలు తగ్గించే అంశంపై బిల్లు ప్రవేశపెట్టనున్నారు. వీటితో పాటు మరి కొన్నికీలక బిల్లులు కూడా అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

సమావేశాలకు దూరంగా వైఎస్సార్సీపీ: శాసన సభ సమావేశాలకు దూరంగా ఉంటామని వైఎస్సార్సీపీ ప్రకటించింది. ఈ అంశాన్ని వైఎస్సార్సీపీ అధినేత జగన్ ప్రకటించారు. అసెంబ్లీలో జరిగిన అంశాలపై బయట మీడియాతో తమ అభిప్రాయాలను వెల్లడిస్తామని జగన్ ప్రకటించారు. అయితే శాసన మండలి సభ్యులు మండలి సమావేశాలకు హాజరుకానున్నట్లు తెలుస్తోంది.

## జగన్ ట్వీట్.. అబద్ధాల పుట్ట..

-మొదటిపేజీ తరువాయి

చేశారు. అలాంటి వైఎస్ జగన్‌కు నేడు లక్షల కోట్ల రూపాయిల ఆస్తి ఎలా వచ్చిందని పల్లా శ్రీనివాసరావు ప్రశ్నించారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని మితిమీరిన దోపిడి చేశాడని సీబీఐ.. తన ఛార్జీషీట్‌లో స్పష్టం చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చట్ట బద్ధ వ్యాపారం, పరిపాలన చేసే సీఎం చంద్రబాబుకు వ్యవస్థీకృత నేర రాజకీయాల చేసే అవసరం లేదని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఉచ్చనీచాలు మరచి మహిళల శీలహననం చేసే అపర దుశ్శాసనుల భరతం పట్టడం వ్యవస్థీకృత నేరమా? అని మాజీ సీఎం వైఎస్ జగన్‌ను పల్లా శ్రీనివాసరావు సూటిగా ప్రశ్నించారు. తన దుష్ట లక్షణాల్ని ఎదుటి వారికి అంటగట్టి.. చెప్పిన అబద్ధమే వంద సార్లు చెప్పడం వైఎస్ జగన్ నైజమని ఆయన పేర్కొన్నారు. జగన్ ట్వీట్‌లో ఉన్నదంతా నేరాల సమర్థనేనన్నారు. పరనింద తప్ప ఆత్మ విమర్శ చేసుకోవడం.. వైఎస్ జగన్‌లో ఏ మాత్రం లేదని చెప్పారు. ఆత్మ విమర్శ మరచి అబద్దాలతో ఎదురు దాడి చేసే నేతల రాజకీయ భవిత కనుమరుగు అవుతుందన్నది చారిత్రక సత్యమని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

**ఇంతకీ ఏం జరిగింది..**

గతంలో వైసీపీ సోషల్ మీడియా వేదికగా.. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఆ పార్టీ సీనియర్ నేత వంగలపూడి అనితతోపాటు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌పై అసభ్యకర పోస్టులు పెట్టారు. అలాగే వైఎస్ విజయమ్మ, వైఎస్ షర్మిల, వైఎస్ సునీతలపై సైతం తీవ్ర అభ్యంతరకర పోస్టులు చేశారు. ఈ నేపథ్యంలో ఈ పోస్టింగులు చేసిన వారిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. అయితే గతంలో జగన్ ప్రభుత్వం వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇక కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఈ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు దాటినా.. ఈ వ్యవహారంపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. ఈ నేపథ్యంలో వైసీపీ సోషల్ మీడియా మళ్లీ రెచ్చిపోయింది. అలాంటి వేళ.. కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా గతంలో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని వరుసగా అరెస్టులు చేస్తున్నారు. అయితే ఈ అరెస్టులను వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా ఖండిస్తున్నారు. ఆ క్రమంలో ఈ అరెస్ట్‌లపై చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న చర్యలను ట్విట్టర్ వేదికగా వైఎస్ జగన్ ఖండించారు. అంతేకాకుండా సీఎం చంద్రబాబుకు వైఎస్ జగన్ సూటిగా పలు ప్రశ్నలు సంధించారు. ఈ నేపథ్యంలో పల్లా శ్రీనివాసరావుపై విధంగా స్పందించారు.

## పార్టీ కోసం పనిచేయండి



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌ను కిందిస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు నియోజకవర్గాల వారిగా సమన్వయకర్తలను నియమించింది. ఇందులో భాగంగా రెండో విడతలో 50 నియోజకవర్గాలకు సమన్వయ కర్తలను నియమించినట్లు ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు. త్వరలో మరికొన్ని నియోజకవర్గాలకు కోఆర్డినేటర్ల పేర్లను ప్రకటిస్తామని వెల్లడించారు. కొత్తగా నియామకమైన కోఆర్డినేటర్లు ప్రతి ఒక్కరు ప్రజలతో సత్సబంధాలు మెరుగుపరుచుకుని పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ఆలూరు నియోజకవర్గానికి చిప్పగిరి లక్ష్మీనారాయణ, ఉరవకొండకు వై. మధుసూదన్ రెడ్డి, గుంతకల్‌కు కావలి ప్రభాకర్, తిరుపతికి రాంభూపాల్ రెడ్డి, చిత్తూరుకు టికారాం, కుప్పంకు ఏ గోవిందరాజులు, గజపతినగరంకు చిత్రాది దుర్గాప్రసాద్, విజయనగరానికి ఎడ్ల పైడిరాజు, బాపట్లకు గంట అంజిబాబు, చిలకూరిపేటకు రాధకృష్ణను కోఆర్డినేటర్లుగా నియమించినట్లు వెల్లడించారు.

## సీఆర్‌డీఏ ప్రతిపాదనలకు కేంద్రం పచ్చజెండా



-మొదటిపేజీ తరువాయి

అమరావతి అభివృద్ధి కోసం ప్రణాళికలు అమలు చేయాలని, ముఖ్యంగా, రోడ్లు, జలవనరులకు సంబంధించిన ప్రాజెక్టులు ఈ నిధులతో చేపట్టాలంటూ ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో సీఆర్డీయేకి దిశానిర్దేశం చేసింది. అత్యున్నత ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు, పర్యావరణ హిత నిర్మాణాలు, మెరుగైన ఉపాధి అవకాశాల కోసం ఈ నిధులు వినియోగించాలని ప్రభుత్వం సూచించింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి నిధులు అందుకునేందుకు సీఆర్డీయే కమిషనర్ కు అధికారాలు కల్పిస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు ఏపీ మున్సిపల్ శాఖ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.అనంతరాము పేరిట ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా, అమరావతి అభివృద్ధికి సీఆర్డీయే పంపిన ప్రతిపాదనలకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదం తెలిపింది. ఇక, ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు కూడా ఈ ప్రతిపాదనలకు పచ్చజెండా ఊపితే... అమరావతి నిర్మాణానికి మరో రూ.6,750 కోట్ల మేర నిధులు వచ్చే అవకాశం ఉంది.

**సీఆర్‌డీఏ ప్రతిపాదనలకు ఆమోదం:**

అమరావతి రాజధాని సుస్థిర అభివృద్ధికి ఏపీ సీఆర్‌డీఏ సమర్పించిన ప్రతిపాదనలు ఇచ్చారు. కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదించిందని వెల్లడించారు. ఈ ప్రతిపాదనలకు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు కూడా ఆమోదం తెలిపి అమరావతి నగర నిర్మాణం అభివృద్ధికి చెరో 800 మిలియన్ డాలర్ల మేర ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చినట్టు వెల్లడించారు. మిగతా నిధులను కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకుంటుందని స్పష్టంచేసింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం పొందేందుకు ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్?కు అధికారం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

**అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికలు సీఆర్‌డీఏ కమిషనర్ వద్దే**

అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికల ఆధారంగా దశల వారీగా బ్యాంకుల నుంచి నిధులు పొందేందుకు ప్రత్యేక ఖాతా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాజధాని అమరావతి నిర్మాణ ప్రణాళికల కోసం బడ్జెట్?లో ప్రత్యేక కేటాయింపులతో పాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏపీ సీఆర్డీఏ కమిషనర్ అధీనంలోనే ఈ అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికలు అమలు చేయనున్నట్టు స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంత రాము ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం, మంగళవారం దిల్లీలో ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రుణ సహకారంపై సీఆర్‌డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్ ఒప్పందం కుదుర్చుకోనున్నారు.

## ఎన్నికల హామీల అమలు గురించి ప్రశ్నిస్తే కేసులా ? : మాజీ మంత్రి విడదల రజిని

**అమరావతి :** ఏపీలో అరాచక పాలన కొనసాగుతుందని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సోషల్ మీడియాపై కేసులు పెడుతున్నారని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజిని ఆరోపించారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా వైసీపీ కార్యకర్తలను జైలుకు పంపుతుందని విమర్శించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం



## సర్కిల్ పరిధిలో 4 కేసులు నమోదు నలుగురు అరెస్టు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 10)

పొదిలి ఎక్సైజ్‌శాఖ సర్కిల్ పరిధిలోని కొనకనమిట్ల, హనుమంతునిపాడు, పొదిలి మండలాల్లోని మాదాలవారిపాలెం, కాటగుండ్ల, గొట్లగట్టు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నలుగురిని అరెస్టు చేసినట్లు సిఐ అరుణకుమారి తెలిపారు. మంగళగిరి ఎస్‌టిఎఫ్ టీమ్ కొనకనమిట్ల మండలం గొట్లగట్టు గ్రామంలో 25 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తిని (తరువాయి 4లో...)

# దేవుడి భూములను వదలని వైసీపీ నేతలు




మంచిలో చెడును వెతకడమే వైసీపీ నేతల పని

ఆక్రమణల తొలగింపుకు సమర్థించండి

వెలుగొండ ప్రాజెక్టు అంశంపై

ఎలాంటి బహిరంగ చర్చకు అయినా సిద్ధం

రాజకీయ వలస వచ్చిన అన్నా రాంబాబు

అన్ని విషయాలు తెలుసుకోవాలి

మీడియా సమావేశంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 10)

పట్టణంలోని సర్వే నెం.206బి లోని 6 ఎకరాల దేవాదయ భూములను కబ్జా చేసిన గొలమారి శ్రీనివాసరెడ్డి కబ్జా చేసి అందులో కాటా నడుపుకుంటున్నాడని, అలాగే మీ పార్టీకి చెందిన పారిశ్రామికవేత్త నాదెండ్ల సుబ్రహ్మణ్యం దేవుడి భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కు సూచించారు. ఆదివారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురంలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. దీర్ఘకాలం తర్వాత పట్టణంలో జరుగుతున్న ఆక్రమణల తొలగింపు విషయంలో యావత్ పురప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఒక్క వైఎస్సార్సీపి నాయకులే మంచిలో చెడును వెతుకుతూ లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలలో అశాంతిని సృష్టిస్తున్నారన్నారు. శనివారం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాత్రికేయుల సమావేశంలో ఆవేశ పూర్వక అంశాన్ని తీసుకువచ్చి తెలుగుదేశం పార్టీ పై, నేతల పై అర్థంపర్థం లేని విమర్శలు చేశారని అన్నారు. విమర్శలలో నైతికత ఉండేలా ఆ నాయకులు చూసుకోవాలన్నారు. వైకాపా పార్టీతో పాటు ఆ పార్టీ నేతలు ప్రతి అడుగు ప్రజలను మోసం చేసే దిశగానే వేస్తున్నారన్నారు. ఆక్రమణల తొలగింపులో వివక్ష చూపుతున్నామని పేర్కొనడం పట్ల ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తీవ్రంగా స్పందించారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలల కాలం పూర్తి అయిందని వివక్ష అంటూ పోతే ఆక్రమణల తొలగింపులో వైఎస్సార్సీపీ నాయకుల ఏ ఒక్క భవనం మిగలదని అన్నారు. కొన్ని సంవత్సరాల కాలం నుండి భవన నిర్మాణదారులు రోడ్డుపక్కనున్న సైడు కాలువలను పూడ్చి స్లాబులు వేసుకొని భవనాల ముందు భాగాలను అద్దెలకు ఇచ్చుకొని ఇష్టారాజ్యంగా ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు. ఈ కారణంగా కాలువలు ఉన్నప్పటికీ పూడిక తీయక సంవత్సరాల కాలం పట్టిందన్నారు. కాలువలు బయటికి తీసేందుకు భవనాల ముందు భాగాన్ని తప్పనిసరి పరిస్థితుల్లో కూల్చాల్సి వచ్చిందని ఆ మాత్రం ప్రతిపక్ష నాయకులకు తెలియదా అని చురకలు అంటించారు. తాను మార్కాపురంలో పుట్టి పెరిగిన వ్యక్తినని, సోదరుడు అన్నా రాంబాబు పక్క నియోజకవర్గంలో పుట్టి అక్కడ పెరిగి ఇక్కడికి వచ్చారని, ఇక్కడి పరిస్థితులు ఆయనకు తెలియవన్నారు. నియోజకవర్గ ప్రతి సమస్య తనకు తెలుసునని, నిన్నటి వరకు గిద్దలూరు నియోజకవర్గంలో శాసనసభ్యుడిగా ఉంటూ ఇంపోర్ట్ బ్రదర్‌గా అన్నా రాంబాబు ఈ ప్రాంతానికి వచ్చారన్నారు. ఇక్కడి స్థితిగతులు ఆయనకు ఏ మాత్రం తెలియవన్నారు. కొందరు భజనపరులు ఆయన చుట్టూ చేరి లేనిపోనివి చెబుతున్నారని, వాటిని నమ్మి గుడ్డిగా విమర్శలకు దిగితే నష్టపోతారని హితబోధ చేశారు. మెడికల్ కాలేజీ తరలింపు విషయంలో అన్నా రాంబాబు అర్థరహిత విమర్శలతో ఆరోపణలు చేశారని, నిండుగా నిధులు ఇవ్వకపోతే ఏ గుత్తేదారుడైన ఏమి చేస్తాడని అన్నారు. నిధులను దిగమింగి ప్రజలకు ఆ పార్టీ నాయకుడు మోసం చేశారని పేర్కొన్నారు. తరలించేందుకు సిద్ధంగా ఉన్న కాలేజీని అడ్డుకొని ప్రైవేటు భాగస్వామ్యంతో కళాశాల పనులు నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు, ప్రైవేటు పాఠశాలలకు తారతమ్యాన్ని చూపిన ఓ కళాశాల అధినేతగా ప్రతిపక్ష పార్టీనేత అన్నా రాంబాబుకు ఆ మాత్రం తెలియదా అన్నారు. నిన్నటి వరకు గిద్దలూరు నియోజకవర్గంలో ఉండి రాజకీయ వలస వచ్చిన అన్నా రాంబాబుకి ఇక్కడి పరిస్థితులు పూర్తిగా తెలియవని చమత్కరించారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ (తరువాయి 4లో...)




## మున్సిపల్ శాఖలో నూతన సంస్కరణలకు శ్రీకారం

నెల్లూరులో మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం

నెల్లూరులోని మున్సిపల్ కార్యాలయంలో

బిల్డర్ అసోసియేషన్ నేతలు, అధికారులతో సమావేశం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 10)

రాష్ట్ర మున్సిపల్ శాఖలో నూతన సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. బిల్డర్లకు లేఅవుట్ దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్ణీత వ్యవధిలోని అనుమతులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నెల్లూరులోని కార్పొరేషన్ కార్యాలయంలో బిల్డర్స్ అసోసియేషన్ నేతలు, అధికారులతో ఆదివారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నూతన సంస్కరణల గురించి వారికి వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా 2014- 19 లో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కు ఆన్లైన్ ద్వారా అనుమతులు ఇచ్చామని తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఈ విధానాన్ని నిర్వీర్యం చేసి టౌన్ ప్లానింగ్ విభాగాన్ని అవినీతిమయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఈ విభాగంపై ప్రత్యేక దృష్టి సారించి టౌన్ ప్లానింగ్ అప్రూవల్ సిస్టంపై అధ్యయనం చేసేందుకు సుమారు 20 రాష్ట్రాలకు అధికారులను పంపామన్నారు. వారి నివేదిక ఆధారంగా నూతన సంస్కరణలను తీసుకొస్తున్నామన్నారు. అనుమతులను మరింత సులభతరం చేసేందుకు సింగిల్ విండో విధానాన్ని తీసుకొస్తున్నామన్నారు. మున్సిపల్ శాఖ సర్వర్లతో అన్ని డిపార్ట్మెంట్ల (తరువాయి 4లో...)

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పొదిలి విద్యార్థుల ప్రతిభ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 10)

జాతీయ స్థాయి తొమ్మిదవ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ ఆదివారం మంగళగిరి షాదీఖానాలో నిర్వహించారు. ఈ పోటీల్లో పొదిలికి చెందిన ముగ్గురు విద్యార్థులు వివిధ పథకాలు సాధించారు. టీం కటా విభాగంలో నగిరికంటి వెంకట నాగసాయి ప్రతీక్, కీర్తిక, యర్రంరెడ్డి జయ సాయి విష్ణువర్ధన్‌రెడ్డిలు ముగ్గురు బంగారు పథకం కైవసం చేసుకున్నారు. వ్యక్తిగత కటా విభాగంలో పది సంవత్సరాల లోపల బాలికల విభాగంలో కీర్తిక బంగారు పథకం, 11 సంవత్సరాల బాలుర కటా విభాగంలో సాయి ప్రతీక్ కాంస్య పతకం, పది సంవత్సరాల లోపల బాలుర కటావిభాగంలో యర్రంరెడ్డి జయ సాయి విష్ణువర్ధన్‌రెడ్డి కాంస్య పథకం సాధించారు. పథకాలు సాధించినందుకు పిల్లల యొక్క తల్లిదండ్రులు అయిన ఎన్ శ్రీనివాసులు, యర్రంరెడ్డి వెంకటకృష్ణారెడ్డి విద్యార్థులకు కరాటే శిక్షణ ఇచ్చినటువంటి మాస్టర్ వేణుని అభినందించారు.



## కూతురి వద్దకు చేరిన వృద్ధురాలు

4





# దేవుడి భూములను వదలని వైసీపీ నేతలు

విషయంలో కూడా బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన సవాలు విసరడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశంపార్టీ హయాంలో వెలుగొండ ప్రాజెక్టు పురుడు పోసుకుందని, నిర్మాణ పనులు కూడా ఆ సమయంలో వేగవంతంగా జరిగాయని, ఆ తర్వాత ప్రభుత్వాలు మారడం పరిణామాలు చేజారిపోవడంతో వెలుగొండ ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి చేసింది ఏమీ లేదని, ఎంత శాతం చేసింది బడ్జెట్ నిధులు ఏంటి లెక్క పత్రాలు అన్ని తమ వద్ద ఉన్నాయన్నారు. ఈ విషయంలో ఏ ప్రాంతంలో నైనా ఎక్కడైనా బహిరంగ చర్చకు తాను సిద్ధమన్నారు. ప్రజలకు మభ్యపెట్టి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అయిందని జాతికి అంకితం చేయడం ఆ పార్టీకి, ఆ పార్టీ నేతల మోసపోరిత విధానాలకే దక్కిందన్నారు. ప్రతి రోజు నిరంతరంగా పనులు చేస్తూ పోతే ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు మరో రెండున్నర సంవత్సరాలు కాలం పడుతుందన్నారు. ప్రాజెక్టులో అనేక విభాగాలు మధ్యలోనే నిలిచి ఉన్నాయని వివరించారు. మార్కాపురాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి జిల్లాగా మార్చి, ప్రజలు తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తానంటే ఏమిటో చేసి చూపుతానని కందుల నారాయణరెడ్డి అన్నారు. టిడిపిలో ఆక్రమణదారులు ఉన్నారని, ప్రభుత్వ భూములు కాజేశారని తమ పార్టీలో అలాంటి వారు ఉంటే వారి పై కఠిన చర్యలు తీసుకుంటానని బహిరంగ మీడియా ముందు చెప్పిన అన్నా రాంబాబు ఆ మాటకు కట్టుబడి ఉండాలన్నారు. నియోజకవర్గంలోని కొనకనమెట్ల మండలంలో పాటిబండ్ల గోపాలస్వామి అనే ఒక పెద్ద మనిషికి సంబంధించిన పొలాన్ని వైకాపా పార్టీ నేతలు దొంగ డాక్యుమెంట్లను సృష్టించి సొంతం చేసుకున్నారని, ఆ భూముల పై బ్యాంకులలో రుణాలు తీసుకొని జల్సాలు చేస్తున్నారన్నారు. ఈ విషయం పక్క నియోజకవర్గం నుండి వచ్చిన మీకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే పట్టణంలోని 206బి సర్వేనెంబర్ లోని 6 ఎకరాల దేవస్థానం భూమిని మీ పార్టీ నాయకుడు గొలమారి శ్రీనివాసరెడ్డి కబ్జా చేసి స్వాధీనం చేసుకుని అందులో కాటా నడుపుకుంటున్నారన్నారు. ఈయనతో పాటు నాదెళ్ల సుబ్రహ్మణ్యం అనే మీ పార్టీ పారిశ్రామికవేత్త దేవాదాయశాఖ భూములు కాజేసి ఉన్నారని, వీరి పై చర్యలు తీసుకొని మీ చిత్తశుద్ధి మీ విధేయత చూపాలన్నారు. తమ పార్టీ టిడిపిలో అలాంటి నాయకులు ఎవరైనా ఉంటే నాలాగే మీరు కూడా వారి పేర్లతో పాటు వారి అవినీతిని బయటపెడితే నేను వారితో మాట్లాడి ఆక్రమణ భూములను తిరిగి స్వాధీనం చేయిస్తానని అన్నారు. మార్కాపురంలో జరుగుతున్న ఆక్రమణల తొలగింపు అభివృద్ధి కోసమేనని అన్ని రకాలుగా మార్కాపురాన్ని అభివృద్ధి పరిచి అందరి ఆదరాభిమానాలు చూరగొంటానన్నారు. ప్రతిపక్షాలు, మిత్రపక్షాలు, ప్రజా సంఘాలు, అభిమాన సంఘాలు అందరూ తనను ప్రోత్సహించి అభివృద్ధి కి సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఈ సమావేశంలో తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభించిన పప్పు శ్రీనివాసరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు 27వ డివిజన్ పరిధిలోని బూత్ నెం.182లో ఆదివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని డివిజన్ ఇంచార్జ్ పప్పు శ్రీనివాసరావు ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి సభ్యత్వమును నమోదు చేశారు. సభ్యత్వం తీసుకున్న వాళ్లకు ఇన్సూరెన్స్ ఉంటుందని తెలిపారు. ఆయనతో పాటు బూత్ ఇంచార్జ్ వాకాటి వెంకటేష్, పాటిబండ్ల సిద్దయ్య, నారాయణ, శివ, నక్క ప్రసాద్, బుసరపల్లి రామకృష్ణ, కరీముల్లా, పార్టీ నుంచి సభ్యత్వం సూపర్వైజర్ కళ్యాణ్, డివిజన్లోని కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ శాఖలో నూతన సంస్కరణలకు శ్రీకారం






సర్వర్లను అనుసంధానం చేసి వెబ్సైట్ ద్వారానే అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. దాంతో పాటు ఐదంతస్తుల కన్స్ట్రక్షన్‌లో ఏవైనా డీవియేషన్స్ వస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు బనాయిస్తామని హెచ్చరించారు. నిబంధన ప్రకారం బిల్డింగ్‌కు సెట్ బ్యాక్స్ వదలటంతో పాటు నూతన లేఔట్‌లో కచ్చితంగా 9 మీటర్ల రోడ్డును వదిలేలా చూస్తామన్నారు. ఏ ఒక్కరికి ఇబ్బందులు లేకుండా నూతన సంస్కరణలను అమలు చేస్తామని ప్రకటించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు, బిల్డర్స్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ పార్కు వద్ద టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)



ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు ఆదివారం నగరంలోని 37వ డివిజన్ చెన్నకేశవ స్వామి, ఎన్టీఆర్ పార్కు వద్ద ఐటిడిపి టీమ్, స్థానిక బూత్ ఇంచార్జ్‌ల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. డివిజన్లోని ప్రతి ఒక్కరు టిడిపి సభ్యత్వం తీసుకునే విధంగా కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ మేడికొండ మెహన్, బూత్ ఇంచార్జ్‌లు ఆలా నరసింహారావు, పోటు పద్మ, నిడమానూరి పావని, బెజవాడ మురళీకృష్ణ, నాయకులు హరిబాబు, చౌదరి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# కూతురి వద్దకు చేరిన వృద్ధురాలు

(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 10)

ఇటీవల సోషల్ మీడియా, షణ్ముఖ వెలుగు దిన పత్రికలో శనివారం "కసాయి కూతురు" అనే శీర్షిక ప్రచురితమైంది. ఈ వార్త విషయం తెలుసుకున్న కుమార్తె శ్రీశైలం వద్ద గల సున్నిపెంట నుంచి కంభంకు కారులో చేరుకున్నారు. తన తల్లిని తన కారులో ఎక్కించుకుని సున్నిపెంటకు తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా ఆమె కుమార్తె కుమారి కథనం మేరకు తాను సున్నిపెంటలో ఉంటానని, అది మా అత్తగారి ఊరు అని మా అమ్మ యాచవరం గ్రామంలోని మా అమ్మ వాళ్ల చిన్నమ్మ దగ్గర ఉంటుందన్నారు. ఆమెను కంభంలో ఎవరు వదిలేసారో, లేక ఇక్కడికి ఎలా వచ్చిందో తనకు మాత్రం తెలియదన్నారు. కొందరు విలేకరుల ద్వారా తన తల్లి అన్నమ్మ ఇక్కడ ఉందని తెలుసుకుని తనను ఇంటికి తీసుకెళ్ళేందుకు వచ్చానని తెలిపింది.





వెలుగు

కసాయి కూతురు

కన్నతల్లిని బస్టాండులో వదిలి వెళ్లిన కన్న కూతురు

(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 8)

కంభం బస్టాండ్ సమీపంలోని యశస్విని హాస్పిటల్ ఎదురుగా ఒక వృద్ధురాలు గత కొన్ని రోజులుగా ఇక్కడే ఉంది. బాధితురాలు చెప్పిన వివరాల ప్రకారం ఆమెది అర్ధవీడు మండలం యాచవరం గ్రామం అని తెలుపుతున్నది. తనకు తన (తరువాయి 4లో...)

www.shanmukhavelugu.com
09 Nov 2024 - Page 3

# సర్కిల్ పరిధిలో 4 కేసులు నమోదు నలుగురు అరెస్టు

చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్, సిఐ, ఎస్ఐలు పొదిలి, హనుమంతునిపాడు మండలాల్లో మద్యం అక్రమంగా విక్రయిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 100 మద్యం బాటిళ్ళు (180 ఎంఎల్) ను స్వాధీనం చేసుకుని వారి పై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.





## ఏపీ రజక సంక్షేమం, అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా సావిత్రమ్మ కు ఇవ్వడం పట్ల హర్షం
### కూటమి ప్రభుత్వ నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన దేవలూటి శంకర్



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 10)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల నియామకాలల్లో ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమం, రజక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా కర్నూలు జిల్లా ఆదోని పట్టణంకు చెందిన ప్రముఖ న్యాయవాది సావిత్రమ్మకి పదవి అందజేశారు. ఈ సందర్భంగా ఆమెకు పదవి ఇవ్వడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రజక విద్యా సేవ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల తరపున అధ్యక్షులు దేవలూటి శంకర్ ఆదివారం ఓ ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రంథాలయంలో చదవడం మాకు ఇష్టం కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 10)**
మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాల్గొని వివిధ రకాల నీతి కథల పుస్తకాలు, చదివించడం జరిగింది. ఈ పుస్తకాల చదవడం వలన మంచి భావనలు నాలెడ్జ్ పెరుగుతుందని తల్లిదండ్రులు పిల్లలను గ్రంథాలయానికి పంపించడం వలన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రంథాలయ పాలకుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా ఉలవపాడు శాఖ గ్రంథాలయానికి అనుబంధంగా ఉన్న చాకిచెర్ల గ్రంథాలయంలో లైబ్రేరియన్ రాణమ్మ ఆధ్వర్యంలో చదవడం మాకు ఇష్టం కార్యక్రమం నిర్వహించారు.

# ఒంగోలు పట్టణంలో సంగీత కళాశాల, ఆడిటోరియం ఏర్పాటుకు కృషి



## ఎంపి మాగుంట సంగీత ప్రియులను అలరించిన సుమనస రంజని గాన సభ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)**
కళలకు కాణాచి ఒంగోలు నగరం అని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఒంగోలు పట్టణంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రం వేదిక గా జరిగిన సుమనస రంజని గానసభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు, కర్ణాటక సంగీత విద్వాంసులు డాక్టర్ బి నాగ మాధురి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అతిథులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ప్రఖ్యాత సంగీత విద్వాంసులు మరియు సంగీత లాక్షణికులు సంగీతాచార్య డాక్టర్ వైజర్స్ బాలసుబ్రమణ్యం, ప్రఖ్యాత నాదస్వర విద్వాంసులు త్రోవగుంట షేక్ కస్మూర్ మస్తాన్ సాహెబ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమారి ప్రణతి వైజర్సు గాత్ర కచేరి, సంగీత కళానిధి పద్మశ్రీ కుమారి అవసరాల కన్యాకుమారి వయోలిన్ కచేరి ఆహుతులను సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ సుమనస రంజని గానసభ ద్వారా ఇటువంటి గొప్ప కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అని కొనియాడారు. ఒంగోలు పట్టణం నుంచి అనేక మంది కళారంగంలో ఉన్నతంగా రాణిస్తున్నారన్నారు. సంగీత ప్రియుల కోసం ఒంగోలు పట్టణంలో సంగీత కళాశాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనగారిపోతున్న సంగీత కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై వుందని తెలిపారు. అనంతరం పలువురు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, తాతా ప్రసాద్, టివి శ్రీరామ మూర్తి, నళిని ప్రియ, కూచిపూడి నృత్య నికేతన్ నిర్వాహకులు శివ కుమారితో పాటు పలువురు సంగీత ప్రియులు పాల్గొన్నారు.

# వైపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ మంత్రి ఆదిములపు సురేష్‌లపై సిబిఐ, సిఐడికి ఫిర్యాదు చేస్తా

### బిజెపి వైపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 10)**
ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైయస్సార్ పార్టీకి చెందిన తాటిపర్తి చంద్రశేఖర్ ఎన్నికల్లో గెలిచి ఐదు నెలలు అయింది. కానీ ఏ విధమైన రైతాంగ, ప్రజలకు మేలు చేసింది లేదు కాని శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని అవినీతి అక్రమాలను జరిగాయని మాట్లాడటం చాలా సిగ్గుచేటని వైపాలెం బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎనుమల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో రెండు సార్లు మంత్రి అయిన ఆదిమూలపు సురేష్, అతని అనుచరులు ఈ నియోజకవర్గంలో మంత్రిని అడ్డం పెట్టుకొని వందల, వేల కోట్ల రూపాయల భూకబ్జాలు, రేషన్ మాఫియా అక్రమంగా సంపాదించిన చరిత్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజకీయ నాయకులకు ఉందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంకు చెందిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతున్న గత భారీ బహిరంగ సభ సమయంలో ఆనాడు మంత్రిగా పనిచేసిన ఆదిమూలపు సురేష్ అతని అనుచరులు బట్టలు చింపుకొని చాలా ఎగతాళిగా మాట్లాడారన్నారు. ఈ ఎన్నికల్లో అడ్రస్ కూడా లేకుండా గల్లంతయ్యారన్నారు. దీంతో మాజీ మంత్రి ఆదిములపు సురేష్ పై సానుభూతి లేకుండా ప్రజలు చిత్తుగా ఓడించారన్నారు. కాబట్టి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ గడిచిన మీ ప్రభుత్వంలో చేసిన అవినీతి పై సిబిఐ, సిఐడి విచారణ చేస్తే నిజానిజాలు నెగ్గు తేలుతాయని తెలిపారు. ఇప్పటికైనా సిగ్గుమాల రాజకీయాలు మానుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పై అనుచిత వ్యాఖ్యలను తాను ఖండిస్తున్నానని తెలిపారు.

# కంభంలో వ్యక్తికి కుక్క కాటు

**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 10)**
కంభం పట్టణంలోని కందులాపురం రోడ్డులో ఓ వ్యక్తి కి కుక్క కరిచిన సంఘటన జరిగింది. కందులాపురం రోడ్డులో కూలీ పని చేసుకుంటున్న ఓవ్యక్తి కుక్కగాటుకి గురయ్యాడు. ఎన్నోసార్లు ఇక్కడ కుక్కలు ఎక్కువగా ఉన్నాయని అవి ప్రయాణికులపై, పాదచారులపై, స్థానికులపై దాడులు చేస్తున్నాయని విన్నవించుకున్నా సంభంధిత అధికారులు అస్సలు పట్టించుకోరు అని ఇప్పటికి చాలా మందికి గాయాలు అయ్యాయని ఇక్కడి అధికారులకు చీమ కుట్టినట్లు కూడా ఉండదని ఇప్పటికైనా సంభందిత అధికారులు జోక్యం చేసుకొని ప్రజలను కుక్కల బెడద నుండి రక్షించాలని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# మార్కాపురంలో డివిజన్ స్థాయి డాన్స్ పోటీలు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 10)**
మార్కాపురం జడ్పీ బాయ్స్ హైస్కూల్లో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 14న జరుగు చిల్డ్రన్స్ డే సందర్భంగా డివిజన్ స్థాయి డాన్స్ పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కృష్ణారావులు పాల్గొని డాన్స్ పోటీలను ప్రారంభించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు మార్కాపురం సకల కళల కళాకారుల సాంస్కృతిక సేవా సంఘం వారు, స్టైల్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులు డ్యాన్స్ అలరించాయి. నవంబర్ 14న చిల్డ్రన్స్ డే సందర్భంగా డివిజన్ స్థాయి డాన్స్ పోటీలకు తర్లుపాడు మండలం, చెన్నారెడ్డి పల్లె చెందిన రాముా వికలాంగుడూ తన టాలెంట్ చూపించుకున్నాడు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యలోని కాకుండా సాంస్కృతిక నైపుణ్యంలో కూడా రాణించాలని కోరారు. విద్యార్థులకు క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కందుల రామిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున, టిడిపి నాయకులు మాలపాటి వెంకట్రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నాయక్, ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






# 18న జరిగే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)**
భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 18వ తేదీన గ్రామ వార్డు సచివాలయాల వద్ద ఆందోళన కార్యక్రమం జయప్రదం చేయాలని ఒంగోలు సిపిఐ కార్యాలయంలో కార్యక్రమాల కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో నగర నాయకులు కొత్తకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో టిట్కో ఇల్లు ఇల్లు లేని పేదలకు ఇళ్ల పట్టాలు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు స్థలం, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇస్తామని చెప్పిన కూటమీ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వమే లబ్బిదారునికి ఇల్లు కట్టుకునేందుకు ఉపయోగపడే సిమెంటు, ఇసుక, ఇనుము, ఇటుక ప్రభుత్వమే లబ్ధిదారునికి ఉచితంగా సరఫరాచేయాలని కోరారు. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు తగ్గిస్తామని చెప్పిన ప్రభుత్వమే నేడు మాట మార్చి కరెంటు చార్జీలు పెంచడం సరైనది కాదన్నారు. పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని, టిడ్కో ఇళ్ళ కొరకు ఎవరైతే నగరపాలక సంస్థలో రిజిస్ట్రేషన్ చేయించుకొని డబ్బు చెల్లించి ఉన్నారో వారందరికీ టిడ్కో ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 18వ తేదీన నగరంలో ఇల్లు లేని పేదలు ఆయా ఏరియాలలో ఉండే సచివాలయాలలో వ్యక్తిగత అర్జీలు ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యల పై కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నగర నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు, ఇన్సాఫ్ నాయకులు ఎంఎ సలార్, భవన నిర్మాణ రంగం నాయకులు హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లు పరిష్కరించాలని 104 ఉద్యోగుల ధర్నా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)**

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 104లో పనిచేసే ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు తీర్చాలని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు యూనియన్ అధ్యక్షుడు అబ్బూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు పాల్గొని ప్రసంగించారు. అరవిందో యాజమాన్యం 104 ఉద్యోగులను బానిసలుగా చూస్తుందన్నారు. కనీస వేతనాలు కానీ, గత ప్రభుత్వం అంగీకరించిన స్లాబ్ సిస్టం గాని అమలు చేయలేదన్నారు. ఉద్యోగులకు అమలు చేసే పియఫ్ ,ఈయస్ఐలలో యాజమాన్యం వాటా కట్టకుండా మోసం చేసిందన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆ సొమ్మును రికవరీ చేసి కార్మికుల ఖాతాల్లో ఆ సంస్థలకు జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చే కొత్త ఉద్యోగాలలో 104ఉద్యోగులకు వెయిటేజ్ ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వమే ఈ సర్వీస్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగభద్రత కల్పించి రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శ కె రవివర్మ మాట్లాడుతూ గత నెలరోజులుగా వివిధ పద్ధతిలో ఆంధోళన చేస్తున్నా ప్రభుత్వం, అరవిందో యాజమాన్యం స్పందించటం లేదన్నారు. ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని చెప్పారు. కోశాధికారి శ్రీధర్‌రెడ్డి, కన్వీనర్స్ నరేంద్ర, సుబ్బయ్య, శ్రీకాంత్, ఉదయభాస్కర్ ,వెంకటేశ్వర్లు, మహిళా ప్రతినిధులు శ్వేత, స్వాతి, పావని, జిల్లాలోని 104 ఉద్యోగులు పాల్గొన్నారు.




# సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు అల్పాహారం



**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, నవంబర్ 10)**

సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల లోని శ్రీశైలం వెళ్లే రోడ్డు మార్గంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారణ ధరించిన అయ్యప్ప భక్తులకు కులమతాలకు అతీతంగా సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి ఆదివారం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సేఫ్టీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణ ధరించిన స్థానిక అయ్యప్ప భక్తులకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అయ్యప్ప భక్తులకు ఈ విధంగా అల్పాహారం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి, యూనియన్ సభ్యులు దాసు, సర్దార్, అయ్యప్ప భక్తులు చిట్యాల వేణుగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రతాప్, నారాయణ, బొచ్చు మల్లారెడ్డి, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి కళ్యాణ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 10)**

మండల కేంద్రమైన ఉలవపాడులో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిదేవస్థానం వద్ద ఆదివారం శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారి 22వ వార్షికోత్సవ కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిట్టూరి సూర్యనారాయణ కుటుంబ సభ్యులు, పొన్నూరి రామాంజనేయులు వారి సతీమణి పావని వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ధర్మకర్త వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత 22 సంవత్సరముల నుండి విగ్రహ దాతలు చిట్టూరి సూర్యనారాయణ కుటుంబ సభ్యుల సౌజన్యంతో ప్రతి సంవత్సరం శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారికి కళ్యాణం నిర్వహిస్తున్నామన్నారు. తదుపరి ఆలయం వద్దకు విచ్చేసిన భక్తులకు సుమారు 2000 మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం రోజు అమ్మవారికి అభిషేకం, దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేవరపల్లి దయాకర్‌రెడ్డి, పేర్ల వెంకటేశ్వర్లు, సొల్లు బోయిన గోవిందరాజులు, కొడవలూరి శ్రీనివాసులు, బండ్ల శ్రీనివాసులు, ఎన్ హరి, పాల్గొన్నారు.







# జాతీయ రహదారి పై ఆగి ఉన్న పెళ్లి బస్సును ఢీకొన్న లారీ

## పొలాల్లో బోల్తా పడిన పెళ్లి ట్రావెల్ బస్సు

## 5 మందికి గాయాలు









**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 10)**

మార్కాపురం మండలం మిట్టమీదపల్లి గ్రామ సమీపంలో ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సును లారీ ఢీ కోన్న విషయం తెలిసిందే. ఈ ట్రావెల్స్ బస్సు నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం బిజంవేముల గ్రామం నుంచి నరసరావుపేటకు పెళ్లి బృందంతో వెళ్తుంది. టాయిలెట్ కోసం బస్సు 12.30కి పక్కకు ఆపగా పోరుమామిళ్ల నుంచి విజయవాడకు గంగిరేగిపళ్ళు లోడ్తో వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో 5 మందికి గాయాలు అయ్యాయి. వీరిని చికిత్స కోసం 108 వాహనంలో మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై మార్కాపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. హాస్పటల్లో చికిత్స అనంతరం అందరికీ బాగా ఉండటంతో తిరిగి ప్రయాణం వెళ్లారు.

# బూత్ లెవల్ అధికారులకు సూచనలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 10)**

కేంద్ర ఎన్నికల ఆదేశాల మేరకు బూత్ లెవల్ అధికారులు శని, ఆదివారాల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఆదివారం మండలంలోని మల్లవరం గ్రామంలోని పోలింగ్ స్టేషన్ (203)ని తహశీల్దార్ కృష్ణారెడ్డి సందర్శించారు. బూత్‌లలో ఫారం 6, 7, 8 లను స్వీకరించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను బిఎల్ఓగా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి మారెళ్ళ పద్మకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిలారి సుబ్బారావు పాల్గొన్నారు.


# ఎంపి మాగుంటను మర్యాదపూర్వకంగా కలిసిన రూడ్‌సెట్ డైరక్టర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)**

ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఆదివారం జిల్లా రూడ్‌సెట్ డైరక్టర్ పి శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది బాపూజీ, సుధీర్, లీలా కృష్ణ, చందు, తదితరులు ఉన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం




**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 10)**

కంభం పట్టణంలోని స్థానిక ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం కంభం నుండి అర్ధవీడుకి అక్రమంగా తరలిస్తున్న 26(180ఎంఎల్) మద్యం క్వార్టర్ బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు కంభం ఎస్ఐ నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా బెల్టు షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం అమ్మినా తరలించినా ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకొని వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# కంభంలో ఓటర్ నమోదు స్పెషల్ డ్రైవ్




**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 10)**

ఓటర్ నమోదు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పట్టణంలోని 54వ పోలింగ్ కేంద్రంలో ఓటర్ దరఖాస్తులను బిఎల్ఓ కరిముల్లా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి అత్తర్ షేక్ హుస్సేన్ (దాదా) ఆధ్వర్యంలో కొత్తగా యువకుల ఓట్లను నమోదు చేసుకున్నారు. కొందరు తమ ఓట్లను సరిచేసుకున్నారు.

# బొడపాటి తేజస్విని, గుమ్మడి గోపాలకృష్ణ కు అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)**

ఆంధ్రప్రదేశ్ కల్చరల్ మిషన్ ఛైర్ పర్సన్‌గా బొడపాటి తేజస్విని, అంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్‌పర్సన్‌గా అంతర్జాతీయ పౌరాణిక రంగస్థల నటులు గుమ్మడి గోపాలకృష్ణ లను జిల్లా రంగభూమి కళాకారుల సంఘం, ప్రకాశం జిల్లా కళాకారుల అందరి తరపున జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ట్రెజరర్‌లు అభినందనలు తెలిపారు. అలాగే వారిని ఈ పదవిలో నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కళాకారులందరి తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. వీరు ఈ పదవుల ద్వారా కళాకారులందరికీ అండగా ఉంటారని కోరుతున్నామన్నారు. అభినందనలు తెలిపిన వారిలో జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు బేతంశెట్టి హరిబాబు, అంగలకుర్తి ప్రసాద్, దేనువకొండ సుబ్బయ్య లు ఉన్నారు.

# ఎర్రబాలెం విద్యార్థినుల ప్రతిభ



**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 10)**

మార్కాపురం డివిజన్ స్థాయిలో జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ మార్కాపురం నందు స్టైల్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఫోక్ డ్యాన్స్ పోటీల్లో మండలంలోని ఎర్రబాలెం విద్యార్థినులు మంచి ప్రతిభ చూపారు. వివరాల్లోకి వెళితే సీనియర్ కేటగిరి విభాగంలో ప్రథమ బహుమతి సాధించిన ఎర్రబాలెం జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థినులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ విజయం పట్ల పాఠశాల ప్రదానోపాధ్యాయులు వై లక్ష్మయ్య, పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసి ఛైర్మన్ పి కాశీరావ్ విజయం సాధించిన తమ విద్యార్థినులైన పావని, లక్ష్మి, రాజ్యలక్ష్మి, అనంత లక్ష్మి, మాధవి, భారతి, కామేశ్వరి, శివపార్వతిలను అభినందించారు. ఈ విజయానికి కారణమైన పాఠశాల సంగీతం టీచర్ ఎమ్ కాశింను ప్రత్యేకంగా అభినందించారు.

# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దూసుకుపోతున్న ఆకుపాటి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 10)**

పామూరు పట్టణం తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం అంకాలమ్మ బజార్లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సభ్యత నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి యువ నాయకులు నీరుకట్టు నాయబ్ రసూల్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే ముత్తుముల

**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 10)**

కంభం పట్టణంలోని స్థానిక అంకాలమ్మ తిప్ప సమీపంలో ఆదివారం జరిగిన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట లో ముఖ్యఅతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. కంభంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆకుల వ్యాపారి అయిన ఎన్ వెంకటేశ్వర్లు, ఎన్ నరేష్, ఎన్ శేషారావు కార్యనిర్వాహకులుగా ఉండి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో కంభం మండల టీడీపీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు, టీడీపీ నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా మూడొవ రోజు ప్రారంభమైన లక్ష దీపోత్సవ వేడుకలు









**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 10)**

నెల్లూరు నగరంలోని విఆర్‌సి మైదానం వేదికగా నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతున్న విషయం తెలిసిందే. మూడో రోజు ఆదివారం ఉదయం విశేష చండీ హెూమం, 501 మంది దంపతులచే సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి వ్రతం ఘనంగా నిర్వహించారు. భక్తులు తండోతండాలుగా పాల్గొన్నారు,మైదానానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, వేమిరెడ్డి కోటారెడ్డి దంపతులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం యాగశాలలో వేద పడింతుల మంత్రోచ్ఛరణల మధ్య విశేష చండీ హెూమంలో పాల్గొన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వేదికపై ఏర్పాటు చేసిన శ్రీ సత్యానారాయణ స్వామివారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. 501 మంది దంపతులచే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతుల చేతులమీదుగా వేద మంత్రోచ్ఛరణల మధ్య సత్యనారాయణ వ్రతం జరిగింది. అనంతరం భక్తులకు వి.ఆర్.సి మైదానంలో అన్నదానం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. కార్యక్రమాల్లో కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు, గంధం సునీల్, విజయసారధి, ఇతర ముఖ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆవుల అపహరణ పై పోలీసులకు ఫిర్యాదు



**(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, నవంబర్ 10)**

ఆవులను అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరిస్తున్నారని నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీకి చెందిన బాధితులు పోలీసులు ఫిర్యాదు చేశారు. సీసీ పుటేజీలను సైతం పోలీలకు ఇచ్చారు. వారు మాట్లాడుతూ..కాలనీలో కొంతమంది ఆవులను మేపుకుంటున్నట్లు తెలిపారు. కొద్ది రోజులుగా గుర్తు తెలియని వ్యక్తులు రాత్రిళ్లు తిరుగుతూ ఆవులను ట్రక్కు ఆటోలో తరలించుకుపోతున్నట్లు చెప్పారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఘనంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి 60వ జన్మదిన వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 10)**

నెల్లూరు పట్టణం మాగుంట లేఔట్ లోని వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ ఆఫీసు లో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి 60వ జన్మదిన వేడుకలు శ్రీ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి (ముత్తుకూరు మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్) చేతుల మీదుగా అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, మల్లికా, ఎన్ శివ ప్రసాద్, పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. మొదటిగా బాణాసంచాలతో మొదలై ఘనంగా భారీ కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం యువత, అభిమానులు నోవా బ్లడ్ బ్యాంక్ వారిచే అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పార్టీ నాయకులు, యువత రక్తదానం చేశారు. అభిమానులు వారంతట వారు ముందుకు వచ్చి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పై నున్న అభిమానాన్ని చాటుతూ రక్తదానంలో పాల్గొన్నారు.







# వన భోజనంలో మంత్రి నారాయణ దంపతులు

## కాపు భవనం వద్ద శ్రీ కృష్ణదేవరాయులు విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి మంత్రి నారాయణని ఘనంగా సత్కరించిన కాపు నేతలు







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 10)**

నెల్లూరు నగరంలోని కాపు భవనం వద్ద కాప్స్ రాక్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వన భోజనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ఆయన సతీమణి పొంగూరు రమాదేవిలు విచ్చేశారు. ముందుగా మంత్రి దంపతులకి కాపు నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన కాపు భవనం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణదేవరాయులు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే శివలింగానికి నారాయణ దంపతులు అభిషేకాలు చేశారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. కాప్స్ రాక్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కాపు భవనంలో వన భోజనాలు పెట్టడం అభినందనీయమన్నారు. ఈ ఆర్గనైజేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఆర్గనైజేషన్ లో నెల్లూరులో సుమారు 15వేల మంది ఉన్నారని, ప్రపంచం మొత్తం 50 లక్షల మంది ఉన్నారన్నారు. వీరందరూ టెక్నాలజీ వెబ్ సైట్ ద్వారా ప్రజా సేవ చేస్తుంటారని తెలిపారు. నా చేతుల మీదుగా కాపు భవన్‌లో శ్రీ కృష్ణ దేవరాయులు విగ్రహాన్ని ప్రతిష్టించడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో కాపు భవనాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.



# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

## నిరంతరం అన్నదాత బాగుకోరే మంచి ప్రభుత్వం

## మంత్రి ఆనం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 10)

గత ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేసి రైతాంగాన్ని విస్మరించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయలేదని రాష్ట్ర దేవాదయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో 214 మంది రైతులకు రూ.2.55 కోట్ల విలువైన డ్రిప్, స్ప్రింకర్ల పరికరాలను రూ.1.96 కోట్ల ప్రభుత్వ రాయితీతో పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని మరింత లాభసాటిగా చేసేందుకు రైతాంగానికి అన్ని విధాల అండగా ఉంటూ పెద్ద ఎత్తున రాయితీ పై పరికరాలను అందజేస్తున్నామన్నారు. ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుకు మేలు చేయాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వ్యవసాయ రంగానికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారు. అన్నదాతలందరూ ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. 2023-24 లో గత ప్రభుత్వం పామ్ ఆయిల్ రైతులకు ఇవ్వని సబ్సిడీ నగదును కూడా ప్రస్తుతం తమ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సామాన్యమైన రైతులు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం మన ఎన్డీఏ ప్రభుత్వం అన్నారు. రైతు పక్షపాతిగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కి రైతులందరూ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.







# వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న ఆదాల





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 10)

నెల్లూరు నగరంలోని మాగుంట లే-అవుట్లోని సీపీఆర్ కళ్యాణమండపంలో శనివారం ఉదయం జరిగిన వివాహమహోత్సవంతోపాటు, కస్తూరిదేవి గార్డెన్లో జరిగిన వివాహ వేడుకలకు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైస్సార్సీపీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు హాజరైనారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిగారు తదితరులు అక్షింతలు వేసి వారి శుభ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డ్ సభ్యులు స్వర్ణ వెంకయ్య, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, నాయకులు బెల్లకొండ వెంకయ్య, కార్య నవీన్ తదితరులు ఉన్నారు.

# ఆదాలను కలిసిన 24, 30వ డివిజన్ వైసీపీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 10)

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 24వ డివిజన్ కు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడత మురళీయాదవ్, గడి కుమారి, గడి నాగరాజు, కల్లూరు లక్ష్మీరెడ్డి, 30వ డివిజన్ ముత్తంగి రామయ్య, 32వ డివిజన్ మైనార్టీ నాయకులు రజాక్, ముజఫ్ఫర్, యాసిన్‌లు కూడా ఆదాలను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

# మంత్రి నారాయణను కలిసిన సురేష్‌రెడ్డి

## మంత్రి నారాయణను సన్మానించిన ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు నెల్లూరు ఛైర్మెన్ సన్నపురెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 10)

ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు నెల్లూరు ఛైర్మెన్ గా బీజేపీ నేత సన్నపురెడ్డి సురేష్ రెడ్డిని కూటమి ప్రభుత్వం ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణను సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి గోమతినగర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రిని ఆయనతోపాటు పలువురు బీజేపీ నాయకులు శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు నెల్లూరు ఛైర్మెన్‌గా నియమితులైన సురేష్‌రెడ్డిని మంత్రి నారాయణ ప్రత్యేక అభినందించారు. తనకు ఈ పదవి అప్పగించినందుకు సంతోషంగా ఉందని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సన్నపురెడ్డి సురేష్ తెలిపారు.



# నాయుడుపేట వద్ద రోడ్డు ప్రమాదం

## ఒకరు మృతి

(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, నవంబర్ 10)

నాయుడుపేట పట్టణ పరిధిలోని తుమ్మూరు గ్రామ సమీపంలో రహదారిపై శనివారం గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఆటో డ్రైవర్ దార్ల వెంకటరమణయ్య (26) మృతి చెందారు. తన్నమాల గ్రామానికి చెందిన ఆయన ఆటో తీసుకొని నాయుడుపేట నుంచి పండ్లూరు గ్రామానికి వెళ్తున్నాడు. ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఆటోను ఢీకొనడంతో వెంకటరమణయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అర్చక సమాఖ్య ధన్యవాదాలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 10)

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం అర్చకుల సమస్యలు పరిష్కరిస్తున్న కూటమి ప్రభుత్వానికి నెల్లూరు జిల్లా అర్చక సమాఖ్య ధన్యవాదాలు తెలియ చేసారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ని నెల్లూరులోని వారి ఇంటి వద్ద అర్చక సమాఖ్య నాయకులు కలిసి ధూపదీప నైవేద్య పథకాన్ని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రూ.5,000 నుంచి రూ.10,000లకు పెంచుతూ పథకాన్ని అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అర్చకులు బ్రాహ్మణుల యొక్క మద్దతు కూటమి ప్రభుత్వానికి ఎప్పుడూ ఉంటుందన్నారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం భగవంతుని ఆశీస్సులతో మరింత ఉన్నతంగా పరిపాలన అందించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి రామ నారాయణరెడ్డి అర్చకులతో మాట్లాడుతూ అర్చకులకు ఇచ్చిన హామీలలో ఇప్పటికే అనేక హామీలు అమలు చేశామన్నారు. ధూప దీప నైవేద్యాన్ని ఐదువేల నుంచి పదివేల పెంచామని, రూ.50,000 ఆదాయం పై బడిన దేవాలయాల్లోని అర్చకులకు 15000 ఇచ్చే పథకాన్ని కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. వేద విద్యను అభ్యసించిన నిరుద్యోగులకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతిని ప్రారంభించామని తెలిపారు. అర్చకుల సంక్షేమం పట్ల ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, అర్చక సమాఖ్య నాయకులు ఉదయగిరి వెంకట శేషాచార్యులు, గుడ్లూరు ఫణి కుమార్, వజ్జుల శ్రీనివాసులు, రామాయణం మణి, శ్రీశైలం శ్రీధర్, పారా శ్రీధర్, సత్యనారాయణ, బాల సుబ్రహ్మణ్యం, లోకా ప్రసాద్, అర్చక సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com